తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY
సంపుటి : 22 సంచిక : 334 | ఆదివారం నవంబర్ 10 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ప్రభాస్ లుక్ లీక్..
స్పందించిన 'కన్నప్ప' టీమ్
8 లో..

ఇదండీ..కబురు..



జైలుకు పోతే సీఎం అవుతారని ఎవరో చెప్పారంట..!



# తెలంగాణ ప్రభుత్వంపై మోడీ చెప్పేవి పచ్చి అబద్ధాలు

తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.

కబురు, హైదరాబాద్ నవంబర్ 9

విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం (నవంబర్ 9) సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు.

దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయుతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తుకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రైతులారా.. అధైర్యపడొద్దు



కబురు, హైదరాబాద్ నవంబర్ 9

రైతులు అధైర్యపడొద్దని, పంటలకు మద్దతు ధర ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ ఆఖరిలోపు పెండింగ్‌లో ఉన్న రూ.13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. డిసెంబర్‌లో గ్రూప్-1 అభ్యర్థులకు నియామకపత్రాలు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

## తెలంగాణలో నవంబర్ 14 నుంచి కాంగ్రెస్ ప్రజా విజయోత్సవాలు

కబురు, హైదరాబాద్ నవంబర్ 9

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు.



దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగతాద్ది 2 లో



## భాజపా.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేక పార్టీ

కబురు, హైదరాబాద్ నవంబర్ 9

కులగణనపై భాజపా ఎంపీ లక్ష్మణ్ చేసిన ఆరోపణలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు. భాజపా కులగణనకు అనుకూలమా? వ్యతిరేకమా..? అనేది లక్ష్మణ్ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సామాజిక మార్పు తీసుకురావడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. 2 లో

## ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చింది



కబురు,సిద్దిపేట నవంబర్ 9

ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. సిద్దిపేటలో పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు.

## రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం



- ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?
- రైతులంటే ఎందుకంతా చులకన..?
- వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కబురు,భువనగిరి,నవంబర్ 9

25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ౖరతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మిగతాద్ది 2 లో

## అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం




కబురు, హైదరాబాద్ నవంబర్ 9

సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోని పనుల టెండర్ల ద్వారా ప్రభుత్వ అవినీతి బయటపడిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఎక్కువ కోట్ చేసిన అనుకూల కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ.4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారని చెప్పారు. అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఖజానా నింపుకొనేందుకు తెలంగాణను ఏటీఎంగా వాడుకుంటోందని కేటీఆర్ అన్నారు.

## మూసీ కాలుష్యానికి కారణం కాంగ్రెస్ చేసిన పాపమే

సమస్యలు గాలికి వదిలి మంత్రులు, సీఎం గాల్లో తిరుగుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.



కబురు, హైదరాబాద్ నవంబర్ 9

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మూసీ కాలుష్యానికి కారణం కాంగ్రెస్ చేసిన పాపమే అన్నారు. మూసీ నదిపై పాదయాత్ర కాదు.. పాపయాత్ర చేస్తున్నారని చెప్పారు. మిగతాది 2లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# సుదీర్ఘ తగువుకు పాక్షిక ఊరట!



షష్టిపూర్తికి చేరువలో ఉన్న ఒక వివాదాస్పద కేసుకు సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం పాక్షికంగా ముగింపు పలికింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవి నుంచి వైదొలగుతున్న చివరి రోజున ఆయన ఆధ్వర్యంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన మెజారిటీ తీర్పు అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ (ఏఎంయూ)కు మైనారిటీ ప్రతిపత్తి అర్హతలేదన్న 1967 నాటి నిర్ణయాన్ని కొట్టేస్తూనే వేరే ధర్మాసనం దాన్ని నిర్ధారించాలని తెలిపింది. గత తీర్పుకు అనుసరించిన విధానం సరికాదని తేల్చింది. బెంచ్‌లోని ముగ్గురు సభ్యులు అసమ్మతి తీర్పునిచ్చారు.ఒక వివాదాన్ని ఏళ్ల తరబడి అనిశ్చితిలో పడేస్తే నష్టపోయే వర్గాలుంటాయి. ఏళ్లు గడిచేకొద్దీ సమస్య జటిలమవుతుంది కూడా. జేఎన్‌యూ మాదిరే ఏఎంయూ కూడా వివాదాల్లో నానుతూ ఉంటుంది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక ఇవి మరింత పెరిగాయి. చిత్రమేమంటే ఈ రెండు యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైనవారిలో చాలామంది సివిల్ సర్వీసులకూ, ఇతర ఉన్నత స్థాయి ఉద్యోగాలకూ ఎంపికవుతుంటారు. పార్టీల్లో, ప్రభుత్వాల్లో, బహుళజాతి సంస్థల్లో ప్రముఖ పాత్ర పోషిస్తుంటారు. ఏఎంయూది ఒక విషాద చరిత్ర. సమస్యలు కూడా భిన్నమైనవి. సర్ సయ్యద్ మహ్మద్ ఖాన్ అనే విద్యావంతుడు మదర్సాల్లో కేవలం ఇస్లామిక్ విలువల విద్య మాత్రమే లభించటంవల్ల ఆ మతస్తులు అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని భావించి వాటితోపాటు ఆధునిక విద్యాబోధన ఉండేలా 1877లో స్థాపించిన ఓరియంటల్ కళాశాల ఆరంభంలో ఎదుర్కొన్న సమస్యలు అన్నీ ఇన్నీ కాదు. మౌల్వీలనుంచీ, మదర్సాలనుంచీ సర్ సయ్యద్‌కు ప్రతిఘటన తప్పలేదు. ఆధునిక విద్యనందిస్తే పిల్లల మనసులు కలుషితమవుతాయన్న హెచ్చరిక లొచ్చాయి. అన్నిటినీ దృఢచిత్తంతో ఎదుర్కొని ఆధునిక దృక్పథంతో ఏర్పాటు చేసిన ఈ ఉన్నత విద్యాసంస్థపై 147 ఏళ్లు గడిచాక మత ముద్ర పడటం, దాన్నొక సాధారణ వర్సిటీగా పరిగణించా లన్న డిమాండు రావటం ఒక వైచిత్రి. చరిత్ర ఎప్పుడూ వర్తమాన అవసరాలకు అనుగుణంగా కొత్త రూపు తీసుకుంటుంది. అందు వల్లే కావొచ్చు... ఏఎంయూ చుట్టూ ఇన్ని వివాదాలు! 1920లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం ఓరియంటల్ కళాశాలనూ, ఆ ప్రాంతంలోనే ఉన్న ముస్లిం యూనివర్సిటీ అసోసియేషన్ సంస్థనూ విలీనం చేసి 1920లో అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీని ఏర్పాటుచేసింది. ఆ చట్టంలోని 23వ నిబంధన యూనివర్సిటీ పాలకమండలిలో కేవలం ముస్లింలకు మాత్రమే చోటీయాలని నిర్దేశిస్తోంది. అయితే ముస్లిం విద్యార్థులను మాత్రమే చేర్చుకోవాలన్న నిబంధన లేదు. స్వాతంత్ర్యానంతరం 1951లో ఆ చట్టానికి తెచ్చిన రెండు సవరణలు మతపరమైన బోధననూ, పాలకమండలిలో ముస్లింలు మాత్రమే ఉండాలన్న నిబంధననూ రద్దుచేశాయి. ఈ చర్య రాజ్యాంగంలోని 30వ అధికరణతోపాటు మత, సాంస్కృతిక, ఆస్తి అంశాల్లో పూచీపడుతున్న ప్రాథమిక హక్కులను ఉల్లంఘించటమేనంటూ పిటి షన్ దాఖలైంది. అయితే ఆ సవరణలు చెల్లుతాయని 1967లో సుప్రీంకోర్టు అయిదుగురు సభ్యుల బెంచ్ వెలువరించిన తీర్పే ప్రస్తుత వివాదానికి మూలం. వర్సిటీ స్థాపించిందీ, దాన్ని నిర్వహిస్తు న్నదీ ముస్లింలు కాదని ఆ తీర్పు అభిప్రాయపడింది. అయితే అలా మారటం వెనక ముస్లిం పెద్దల కృషి ఉన్నదని అంగీకరించింది. ప్రభుత్వం స్థాపించిన వర్సిటీకి మైనారిటీ ప్రతిపత్తి ఎలా వస్తుందని ప్రశ్నించింది. ఈ తీర్పును వమ్ముచేస్తూ 1981లో ప్రభుత్వం ఏఎంయూ చట్టానికి సవరణలు తెచ్చింది. తిరిగి మైనారిటీ ప్రతిపత్తినిచ్చింది. దాంతో మెడికల్ పీజీలో 50 శాతం సీట్లను ముస్లింలకు కేటాయించాలని పాలకమండలి 2005లో నిర్ణయించింది. దాన్ని అలహాబాద్ హైకోర్టు కొట్టేసింది. నాటి యూపీఏ సర్కారు, పాలకమండలి 2006లో దాఖలు చేసిన అప్పీళ్లను సుప్రీంకోర్టు స్వీకరించినా రిజర్వేషన్ల విధానంపై స్టే విధించింది. ఆనాటినుంచీ అనాథగా పడివున్న ఆ కేసు నిరుడు అక్టో బర్‌లో జస్టిస్ చంద్రచూడ్ రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయటంతో ముందుకు కదిలింది. అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 30వ అధికరణను పరిమితార్థంలో చూసిందనీ, యాంత్రికంగా అన్వయించిందనీ తాజా మెజారిటీ తీర్పు అభిప్రాయపడింది. ఏఎంయూ స్థాపన నేపథ్యం, పరిస్థితులు పరిగణనలోకి తీసుకోవాలి తప్ప తర్వాతకాలంలో వచ్చిన చట్టాన్ని కాదని తెలిపింది. ఈ తీర్పుతో విభేదించిన ముగ్గురు న్యాయమూర్తులు లేవనెత్తిన అంశాలు కూడా ప్రాధాన్యత గలవే. ఇద్దరు సభ్యుల డివిజన్ బెంచ్ అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పుపై మరో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు ఎలా సిఫార్సు చేస్తుందని వారి ప్రశ్న. కేశవానంద భారతి కేసులో 1973 నాటి 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' తీర్పుపై 15 మందితో ధర్మాసనం ఏర్పాటు చేయమని రేపన్నరోజు మరో బెంచ్ ఆదేశిస్తే పరిస్థితేమిటని నిలదీశారు. ఏదేమైనా ఆలస్యమైనకొద్దీ సమస్య ఎంత జటిలమవుతుందో చెప్పటానికి ఏఎంయూ కేసే ఉదాహరణ. ఈ వర్సిటీ స్థలదాత జాట్ రాజా మహేంద్ర ప్రతాప్ సింగ్ అని హిందూ సంస్థలూ... ఆయన నెలకు రూ. 2కు 1929లో లీజుకు మాత్రమే ఇచ్చారని ముస్లింలూ రోడ్డుకెక్కారు. హిందువు ఇచ్చిన స్థలమై నప్పుడు దానికి మైనారిటీ ప్రతిపత్తేమిటన్న ప్రశ్న తలెత్తింది. మైనారిటీ సంస్థలో చదువుకుని ఎదిగి నందుకు కృతజ్ఞతగా లీజుకిచ్చారని, అలా ఇచ్చిన వందమందిలో ఆయనొకరని అవతలి పక్షం వాదించింది. మొత్తానికి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వల్ల మహేంద్ర పేరిట అక్కడే మరో వర్సిటీ ఏర్పాటైంది. రాజ్యాంగ ధర్మాసనం సూచించిన విధంగా ఏఎంయూ ప్రతిపత్తిపై మరో బెంచ్ ఏర్పాటై తీర్పు వస్తే ప్రస్తుత అనిశ్చితికి తెరపడుతుంది.

### భాజపా.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు

# వ్యతిరేక పార్టీ

మొదటిపేజీ తరువాయి

ఈ సర్వే ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడిన మాటలను ఒక్కరోజైనా భాజపా రాష్ట్ర నేతలు ఖండించారా? అని నిలదీశారు. భాజపా.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేక పార్టీ అన్నారు. భాజపా నేతల వ్యాఖ్యల పట్ల బలహీన వర్గాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు."ఐఐటీ, ఐఐఎం లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ కాదా? కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర భాజపా నాయకులు ఒత్తిడి తెచ్చేది ఉందా.. లేదా? ఎన్నికల కోసం కులగణన చేస్తున్నట్లు భాజపా నేత లక్ష్మణ్ ఆరోపణలు చేయడంలో అర్థం లేదు. ఇప్పుడు ఏ ఎన్నికలు ఉన్నాయో లక్ష్మణ్ చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీ రిజర్వేషన్లు పెట్టాలా.. వద్దా.. భాజపా నేతలు స్పష్టం చేయాలి" అని డిమాండ్ చేశారు.

## అక్కడా.. ఇక్కడా.. తగ్గేదేలే..

## మహా ఎన్నికల్లో రేవంత్ వ్యూహం..



మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం కోసం కాంగ్రెస్ కూటమి కొత్త వ్యూహంతో ముందుకు వెళుతుంది. ముఖ్యంగా, అక్కడ తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రచారం కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫార్ములాను అమలు చేయాలని ప్లాన్ చేస్తుంది. ఇప్పటికే 40 మంది స్టార్ క్యాంపెయినర్ లిస్ట్ లో ఉన్న రేవంత్ ను ఫుల్ ఫ్లెడ్జ్ గా ఉపయోగించుకోవాలని డిసైడ్ అయ్యిందట హై కమాండ్.. ఇలా రేవంత్ ఫాలోయింగ్ తో మహారాష్ట్రలో దూసుకెళ్లాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి బీజేపీపై కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల్లో గ్యారంటీలపై రగడ కొనసాగుతోంది.. మహారాష్ట్రలో కాంగ్రెస్‌ని గెలిపిస్తే మరో తెలంగాణలా అవుతుందని ప్రధాని మోదీ ఇప్పటికే విమర్శలు సంధించగా.. తెలంగాణపై ప్రధాని మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర ప్రజలకు వాస్తవాలు చెప్పడానికే వచ్చానని.. మోదీ అబద్ధాలు చెప్పడం ఆపే వరకు మేము వాస్తవాలు చెబుతూనే ఉంటామంటూ రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం లో పేర్కొన్నారు. తెలంగాణలో 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని.. సాగు చట్టాలతో రైతులను అదానీ,అంబానీకి అప్పగించే కుట్ర మోదీ చేశారంటూ రేవంత్‌రెడ్డి ఆరోపించారు.మహారాష్ట్రలో ఇప్పటికే కాంగ్రెస్ పాలిత ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖ నేతలు ప్రచారంలో బిజీగా ఉన్నారు. రేవంత్ కూడా ఇప్పటినుంచి మహారాష్ట్రలోనే ఉంటూ పూర్తిగా ప్రచారంలో పాల్గొనాలని నిర్ణయించారు. రేవంత్ బలమైన ప్రసంగాలు, బీజేపీపై నేరుగా విమర్శలు చేసే తీరుతో ప్రచారంలో కీలకంగా ఉంటారని కాంగ్రెస్ నమ్ముతుంది .

### తెలంగాణ నేతల ఉత్సాహం

మహారాష్ట్రలో ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ప్రచార బాధ్యతలు చేపట్టారు ఏఐసీసీ నేత వంశీ చంద్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీలు కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ శెట్కర్ ఉన్నారు రేవంత్ రావడంతో వీరి ఉత్సాహం మరింత పెరిగింది. మహారాష్ట్రలో కాంగ్రెస్ విజయానికి ఈ టీమ్ వర్కవుట్ అవుతుందని హైకమాండ్ విశ్వసిస్తోంది.

### మహారాష్ట్రపై రేవంత్ పూర్తి స్థాయి ఫోకస్

మహారాష్ట్రలో రేవంత్ రెడ్డి రాబోయే వారం నుంచి మరింత ఎక్కువగా పర్యటించనున్నారు. బీజేపీపై తన ప్రసంగాల్లో విమర్శలు చేస్తూ ప్రజలను కాంగ్రెస్ వైపు ఆకర్షించేందుకు ఆయన ప్రణాళికలు సిద్ధం చేశారు.

# రైతులపై రేవంత్‌ది భస్మాసుర హస్తం

మొదటిపేజీ తరువాయి

20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మండలించారు.

### మూసీ కాలుష్యానికి

## కారణం కాంగ్రెస్ చేసిన పాపమే

మొదటిపేజీ తరువాయి

మూసీ నది సమస్యలపై పాదయాత్రకు తాను సిద్ధమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై కేసులు పెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా బలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటామన్నారు. కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు అప్రజాస్వామికమని చెప్పారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. యాదాద్రిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం నిధులు కేటాయించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

### మంత్రి ఉత్తమ్ సొంత జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు లేవు

ముఖ్యమంత్రి సహా మంత్రులు పక్క రాష్ట్రాల్లో ప్రచారానికి వెళ్లడాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్రంలో సమస్యలు గాలికి వదిలి పక్క రాష్ట్రాల్లో ప్రచారానికి వెళ్తున్నారని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లాలోనే ధాన్యం కొనుగోళ్లు లేవని ఎద్దేవా చేశారు. మంత్రి సీతక్క సొంత జిల్లాలో పత్తికి మద్దతు ధర లేదన్నారు. ఆహార కల్తీ విషయంలో ముఖ్యమంత్రికి పట్టింపే లేదని విమర్శించారు. కాంగ్రెస్ చెప్పిన మార్పు ఇదేనా అని ప్రశ్నించారు. కలుషితాహారం కారణంగా గురుకులాల్లో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోవడం లేదని చెప్పారు.

## తెలంగాణలో నవంబర్ 14 నుంచి


## కాంగ్రెస్ ప్రజా విజయోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. "ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం" అని తెలిపారు.

# సమగ్ర సర్వేపై సైబర్ నేరగాళ్ల ఉచ్చు..

## చిక్కారో ఇక అంతే సంగతులు..! తస్మాత్ జాగ్రత్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను పడింది. ఆన్‌లైన్‌లో సర్వే, డిజిటల్‌గా కొన్ని పత్రాలు పంపాలంటూ నేరస్థులు మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారు. సర్వేలో భాగంగా కాల్ చేశామని, అడిగిన పత్రాలు ఇవ్వాలంటూ కాల్స్ వస్తున్నట్లు సైబర్‌క్రైమ్ పోలీసులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.సైబర్ నేరగాళ్లు ఏ ఒక్క అవకాశాన్ని వదలడం లేదు. ఇటీవల మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులకు పరిహారం పేరుతో మోసగించేందుకు ప్రయత్నించారు. హైదరాబాద్‌లోని కొందరికి ఏపీకే ఫైళ్లు పంపించారు. నేరగాళ్లు ఇప్పుడు కుటుంబ సర్వేను అస్త్రంగా మార్చుకున్నారు. ఈ తరహా మోసాలపై ఇప్పటివరకూ కేసులు నమోదవ్వకున్నా సర్వే పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని పోలీసులు ప్రచారం చేస్తున్నారు.కుటుంబ సర్వేలో భాగంగా ప్రభుత్వ సిబ్బంది నేరుగా ఇళ్లకు వచ్చి మాత్రమే వివరాలు నమోదు చేసుకుంటారు. ఎలాంటి పత్రాలు తీసుకోరు. పని ఒత్తిడి, వ్యాపారంతో తీరిక లేకుండా ఉండడం, ఇతర ప్రాంతాల్లో పర్యటనల దృష్ట్యా సర్వే ఎప్పుడు పూర్తవుతుందోనని కొందరు ఎదురుచూస్తుంటారు. ఇలాంటి వారినే సైబర్ ముఠాలు లక్ష్యంగా చేసుకునే అవకాశముంది. నేరగాళ్లు కుటుంబ సర్వేలో భాగంగా కాల్ చేస్తున్నామని.. ఆధార్, పాన్ తదితర గుర్తింపు పత్రాలు పంపాలని లేకపోతే తాము పంపించే లింకును క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని నమ్మిస్తారని పోలీసులు చెబుతున్నారు.

ఈ గింజలు రోజుకు గుప్పెడు తింటే చాలు.. ఇలాంటి సమస్యలన్నీ పరార్! వాట్సాప్‌కు వెబ్‌లింకులు, ఏపీకే(ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైల్ పంపిస్తారని.. గూగుల్ ప్లేస్టోర్, ఐస్టోర్‌లో లేని యాప్‌లనే ఏపీకే ఫైళ్ల ద్వారా పంపిస్తారని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ నిజమేనని నమ్మి వీటిని క్లిక్ చేస్తే ప్రమాదకర యాప్‌లు డౌన్‌లోడ్ అవుతాయని తెలిపారు. తద్వారా ఫోన్ పూర్తిగా నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లి ఫొటోలు, బ్యాంకు ఖాతా నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి మనకు వచ్చే కాల్స్‌ను కూడా నేరస్థులు వినే అవకాశం ఉందన్నారు. బ్యాంకు ఖాతా నుంచి డబ్బు కొట్టేయడం, వ్యక్తిగత ఫోటోలతో బెదిరింపులకు దిగడం వంటివి జరుగుతాయన్నారు. ఒక వేళ సర్వే పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేసినా.. మోసపోయినా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి ఫిర్యాదుచేయాలని సూచిస్తున్నారు.అయితే సైబర్ క్రైమ్ పోలీసులు సూచించేది ఏంటంటే సిబ్బంది ఎలాంటి పత్రాలు తీసుకోరు. సర్వే సిబ్బంది నేరుగా ఇళ్లకే వచ్చి సమగ్ర వివరాలు నమోదు చేసుకుంటారు. ఆధార్, రేషన్, పాన్ కార్డులతో సహా ఎలాంటి ధ్రువీకరణ డాక్యుమెంట్లనూ తీసుకోరు. ఫోటోలు అడగరు.. కెమెరాతో ఎటువంటి సమాచారాన్ని చిత్రీకరించరు. ఆధార్ అనుసంధానం అంటూ మెషిన్లు తీసుకొచ్చి వేలిముద్రలు సేకరిస్తామంటే అసలు నమ్మొద్దు. ఎవరైనా ఫోన్ చేసి ఆయా వివరాలు అడిగితే మోసమని అలర్ట్ అవ్వాల్సిందే అంటున్నారు.అయితే సర్వే పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేసినా, మోసపోయినా వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించి కంప్లైంట్ చేయాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు.

## పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందించేందుకు చేయాలి.. జడ్జి టీఎస్పీ భార్గవి



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 9**
పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి టీఎస్పీ భార్గవి అన్నారు. శనివారం బాన్సువాడ కోర్టులో జాతీయ న్యాయ సేవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు సత్వర న్యాయం కలిగేలా చూడాలని, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బారాసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ మూర్తి, న్యాయవాదులు రమాకాంత్, భూషణ్ రెడ్డి, మోహన్ రెడ్డి, దత్తాత్రేయ, ఖలీల్, మొగులయ్య, కోర్టు సిబ్బంది శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో కార్యకర్తలు కష్టపడి పని చేయాలి.. కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్





**కబురు న్యూస్ దెగ్లూర్ నవంబర్ 9**
ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు శనివారం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ తో కలిసి బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను గ్రామ గ్రామాన క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టే పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరీక్ష బాధ్యత మనందరిపై ఉందన్నారు. దెగ్లూరు శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థి నివర్తి రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థిని నివర్తి రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోమలింగేశ్వర ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు







**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 9**
నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామ శివారులో గల సోమలింగేశ్వర ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పరమేశ్వరుని భక్తితో కొలిచారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ గతంలో ఆలయం ఎంతో పురాతనంగా ఉండేదని,ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్ది భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించిన పోచారం శంభు రెడ్డి ని అభినందించారు..

## ఆర్పీల పెండింగ్ సర్వే డబ్బులు చెల్లించాలి

**– మెప్మా ఆర్పీల జిల్లా అధ్యక్షురాలు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణలత..**



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 09 :**
ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ఆర్పీ లు సుముఖంగా ఉన్నప్పటికీ,అధికారుల నుండి సరైన సమాధానం రాకపోవడంతో ఆర్పీ లు సర్వే నుండి దూరంగా ఉన్నట్లు మెప్మా ఆర్పీ జిల్లా అధ్యక్షురాలు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణ లత అన్నారు.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రభుత్వం అమలు పరిచే పథకాలను ప్రజలకు వివరించడంలో ఆర్పీలు ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.శనివారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడారు.ఇంత వరకు సుమారు 50 రకాల సర్వేలు నిర్వహించిన , తమకు హనారోరియం చెల్లించడంలో అధికారులు వైఫల్యం చేశారన్నారన్నారు.చాలి చాలని వేతనాలతో జీవనం వెళ్లదీస్తున్న సర్వే డబ్బులు చెల్లించడం లేదన్నారు.నిన్న ఓ పత్రిక వివరణలో టీఎంసీ శోభారాణి ఆర్పీలకు సర్వే డబ్బులు చెల్లించినట్లు చెప్పడం సరికాదన్నారు.సర్వే డబ్బులు చెల్లించినట్లు వస్తున్న వార్తలు నిజం లేదన్నారు.సమగ్ర కుటుంబ సర్వే డబ్బులు ఇతర ప్రాంతంలో 10 వేలు ఇస్తామని అధికారులు చెప్పిన,నిజామాబాద్ లో ఏ ఒక్క అధికారి తమకు చెప్పినట్లు దాఖలాలు లేవన్నారు.టిఎంసి అసత్యపు మాటలతో అధికారులను తప్పుబట్టిస్తున్నారాన్నారు.ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు.

# సర్వే గురించి ప్రజలు అధికారులకు సహకరించాలి..











**– బోధన్ లో సర్వే తీరును పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..**

**కబురు న్యూస్,బోధన్ నవంబర్09..**
ఇంటింటికి తిరిగి చేపడుతున్న కులగణన సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని అధికారులకు ఆయన సూచించారు. శనివారం బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో, పట్టణంలోని ఆచన్ పల్లి, రాకాసిపేట్, ఏక చక్ర నగర్ కాలనీలలో అధికారులు చేపడుతున్న సర్వే తీరును సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఐఏఎస్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్య దాము లతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. సర్వే జరుపుతున్న తీరు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపడుతున్న సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజలు తమ పూర్తి వివరాలను తమ ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లకు తెలపాలన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాల అమలు కోసమే సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మార్క్ఫెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, తహసీల్దార్ విఠల్, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, మహిపాల్ రెడ్డి, తూము శరత్ రెడ్డి, దాము, పాషా, నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

# భారతదేశ చరిత్ర సతత సంఘర్షణ చరిత్ర

**– ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్**






**కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 09 :**
భారతదేశ చరిత్ర సతత సంఘర్షణ చరిత్ర అని ప్రపంచంలో ఏ దేశానికి లేని మహోన్నతమైన చరిత్ర భారతదేశానికి ఉందని ఈ దేశం యొక్క ప్రతి మూలలో ఎంతోమంది మహామహులైన దేశభక్తులు జన్మించారని,వారందరూ దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను నవ్వుతూ వదులుకున్నారని ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్ వ్యాఖ్యానించారు.ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ ఆధ్వర్యంలో నగరంలోని ఇంద్రాణి పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థుల శిబిర ఉద్ఘాటన కార్యక్రమానికి ముఖ్యవక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 1857 స్వతంత్ర సంగ్రామం దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని ఆ సంగ్రామం గురించి స్వాతంత్ర్య వీర సావర్కర్ రాసిన పుస్తకం చదివితే ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబడుచుకుంటాయని రక్తం ఉడికిపోతుందని ఆయన తెలిపారు.తాంతియాతోపే,ఝాన్సీ లక్ష్మీబాయి, వాసుదేవ బలవంత ఫడ్కే వంటి ఎందరో మహానుభావులు ప్రథమ స్వాతంత్ర సంగ్రామం లో తమ యొక్క సర్వస్వాన్ని అర్పించి భారతదేశ ప్రజలలో స్వాతంత్ర్యకాంక్షను రగిలించారని ఈరోజుకి వారి యొక్క చరిత్ర మనందరికీ ఆదర్శమని ఆయన తెలిపారు.స్వార్థపరుల యొక్క రాజకీయ కుట్రలకు బలైపోయిన దేశభక్తుల చరిత్రను మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని లక్షల మంది దేశభక్తుల చరిత్రలను భావితరాలకు తెలియకుండా కుట్రపూరితంగా తెరమరుగు చేశారని అలాంటి ఎందరో మహానుభావులు యొక్క జీవితాలను అధ్యయనం చేసి వారి ఆదర్శాలను నేటి యువతరం స్వీకరించి ఈ దేశ ధర్మ రక్షణ కోసం నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు.భారతదేశము విదేశీ పరిపాలనలో మగ్గిపోవడానికి గల కారణాలను అన్వేషించిన డాక్టర్ హెడ్గేవార్ స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా తిరిగి మళ్లీ పరతంత్రం రాకుండా ఉండాలంటే భారతదేశము తన యొక్క అస్తిత్వాన్ని తన యొక్క సంస్కృతి మూలాలను తన చరిత్రను మర్చిపోకూడదని అందుకోసము భారతదేశ భావితరాలకు తమ పూర్వీకుల యొక్క పరాక్రమ చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఉందనే ఉద్దేశంతోనే ఆర్ఎస్ఎస్ ను స్థాపించారని అదే ఉద్దేశంతో ఈ దేశ పరమ వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ గత వంద సంవత్సరాలుగా పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.80 ఏళ్ల వయసులో రాంసింగ్ కుకా ఒక యుద్ధంలో 450 మందిని ఒంటి చేత్తో మట్టికరిపించిన రోమన్చితమైన సంఘటనలు ఎన్నో మన చరిత్రలో ఉన్నాయని విదేశీయుల చేతులు నా శరీరం మీద పడకూడదు అని యుద్ధభూమిలో వందలాదిమంది శత్రు సైన్యాలను అంతం చేసిన తర్వాత స్వయంగా తన చితిని పేర్చుకొని బలిదానం కాబడిన ఝాన్సీ లక్ష్మీబాయి వారసులైన భారతీయులందరూ తమ యొక్క చరిత్ర మూలాలను తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వేదికపై కళాశాల విద్యార్థుల శిబిర అధికారి వెక్టార్ కళాశాల కరస్పాండెంట్ గజానన్,ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ కార్యవాహ రాజుల్ వార్ దిగంబర్ ఉన్నారు.రెండు రోజులపాటు జరగనున్న ఈ శిబిరం ఆదివారం సాయంత్రం 4 గంటలకు శివాజీ నగర్ ఐటిఐ కళాశాల మైదానంలో జరిగే సార్వజనికోత్సవంతో పూర్తవుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి...

**– పెన్షన్ల పెంపు కోసం డిసెంబర్ లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం...**
**– ఎన్.పి.ఆర్.డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య..**




**కబురు న్యూస్,బోధన్ నవంబర్09..**
వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం డిసెంబర్ నెలలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని ఎన్.పి.ఆర్.డి నాయకులు తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కమిటీల సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్ అధ్యక్షతన శనివారం బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్.పి.ఆర్.డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 10,000లకు పెంచాలని, అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రకారం పెంచివ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆసరా లబ్ధిదారులను మోసం చేస్తుందని విమర్శించారు. దేశంలో 15 శాతం ఉన్న వికలాంగులకు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలం చెందుతున్నారని ఆరోపించారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయన్నారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని కోరారు. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకాల్యలకు సర్టిఫికెట్స్ ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రం పొందెందుకు 2016 ఆర్పీడీ చట్టానికి సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక విద్యా పాలసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ మానసిక ఆరోగ్య సర్వే 2015-16రిపోర్ట్ ప్రకారం 10.6 శాతం మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, 70శాతం మందికి వైద్యం అందుబాటులో లేదన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బస్వారాజు పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖలో సమస్యలు పేరుకుపోతున్నాయని, 33 జిల్లాలలో ఇంచార్జి అధికారులతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా,శిశు సంక్షేమ శాఖ నుండి వేరు చేస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగుల పరికరాలు తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వికలాంగులకు ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ జారి చేసి పనులు కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్.పి.ఆర్.డి.నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు గైని రాములు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి సాయిలు,రాష్ట్ర కమిటీ సభ్యులు కవిత,సంగప్ప,ఉమ్మడి జిల్లా నాయకులు రాంపటేల్,నజీర్,కృష్ణ, గంగారాం,గోపాల్,సంగీత,రాకేష్ వర్మ,లక్ష్మి,భాను,గంగబోయి, సాయమ్మ,సాయిలు,లకన్ సింగ్, సురేష్,నారాయణ,సంగ్రామ్,సాగర్ బాయి,దత్తు,కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన నాయకులు..



**కబురు న్యూస్ ఎల్లారెడ్డి నవంబర్ 9**
ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విద్యాసాగర్ జన్మదిన సందర్భంగా వార్డ్ అధ్యక్షులు భాష ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, నాయకులు అజార్, డైరెక్టర్ శంకరయ్య, రఫిక్, సజ్జద్,హైమద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరోరా అసెంబ్లీ కోఆర్డినేటరుగా ఘన్రాజ్ కాపుకార్



**కబురు న్యూస్, నిజామాబాద్ నవంబర్ 9 :**
మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా చంద్రపూర్ లోకసభలోని వరోరా అసెంబ్లీ నియోజకవర్గానికి కోఆర్డినేటర్ (అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా) ఘన్ రాజ్ కాపుకర్ నియమితులయ్యారు.గతంలో ఘన్ రాజ్ ఎన్ఎస్ యుఐ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా పని చేశారు.రాష్ట్ర కమిటీలోనూ పని చేశారు.ఈ నియామకానికి సహకరించిన ఎఐసిసి అధ్యక్షులు మాలికార్జున ఖర్గే కి, లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీకి,కేసీ వేణుగోపాల్ కి,చైర్మన్ ఎఐసిసి వార్ రూం శశికంత్ కి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పీసీసీఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,మహారాష్ట్ర ఇంచార్జి చల్ల వంశీచంద్ రెడ్డికి,భువనగిరి లోకసభసభ్యులు,చంద్రపూర్ లోకసభ ఇంచార్జి చామల కిరణ్ రెడ్డి కి,మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కు,శాసన సభ్యులు భూపతి రెడ్డికి,జిల్లా అధ్యక్షులు మానలా మోహన్ రెడ్డికి,నగరఅధ్యక్షులు కేశవ వేణుకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జితేందర్ రెడ్డి సినిమా..ఒక వీరుని చరిత్ర

**- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్...**



**కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 09 :**
జితేందర్ రెడ్డి సినిమా రిలీజ్ సందర్భంగా నగరంలో ఉషామయూరి థియేటర్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముదిగంటి జితేందర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ,ముదిగంటి జితేందర్ రెడ్డి జాతీయవాద సిద్ధాంతం కోసం,దేశం కోసం,ధర్మం కోసం,అఖండ భారత్ యే లక్ష్యంగా నరహంతక నక్సలైట్లకు ఎదురెల్లి ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు జితేందర్ రెడ్డి అని అన్నారు,ఈ దేశంలో ఉండాలంటే వందే మాతరం పాడాల్సిందే అంటు వామపక్ష విద్యార్థి సంఘాల,కమ్యూనిస్ట్ ముసుగులో దేశాద్రోహనికి పాల్పడుతున్న వారి పాలిట సింహ స్వప్నంగా వారికీ కంటిమీద కునుకు లేకుండా చేసిన వ్యక్తి టైగర్ జీత్తన్న అని అన్నారు.మహాభారత యుద్ధంలో అభిమన్యుణ్ణి ఒక్కొక్కరుగా ఎదుర్కొలేని కౌరవులు అందరు కలిసి ఎలా అయితే హతమార్చారో అలాగే జీత్తన్నను వంద మంది ఒకేసారి చుట్టూముట్టి దారుణంగా చంపారన్నారు.చరిత్ర తెలియనివాడు చరిత్ర సృష్టించలేదు అనేది వాస్తవం చరిత్ర ముసుగులో నేటి యువతరం అసలైన చరిత్రను తెలుసుకోలేకపోతుందని అన్నారు.ఈ దేశ యువత తెలుసుకోవాల్సింది అక్బర్,బాబర్,ఔరంగా జేబుల చరిత్ర కాదని ఈ దేశం కోసం,ధర్మం కోసం,తమ ప్రాణాలు అర్పించిన రామన్న,గోపన్న,సామా జగన్ అన్న,జితేందర్ రెడ్డి లాంటి వీరుల చరిత్ర తెలుసుకోవాలన్నారు. ముదిగంటి జితేందర్ రెడ్డి జీవిత చరిత్రను వెండి తెరమీదకి తెచ్చి యువతరానికి మంచి నిర్మాణాత్మక సందేశాన్ని అందించన చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వివిధ క్షేత్రల సంఘ్ పెద్దలతో కలిసి సినిమాను విక్షించడం జరిగింది.

## గోవులను పూజించే గొప్ప సంస్కృతి కేవలం భారత్ లోనే ఉంది



**- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...**

**కబురు న్యూస్,నిజామాబాద్ నవంబర్ 09 :**
సకల దేవతలు నిలయమై ఉండే గోమాతను పూజించే గొప్ప సంస్కృతి మన హిందూ ధర్మంలో అది భారతదేశంలోనే ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.గోపాల్ బాగ్ గోశాల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గోపాష్టమి మహెూత్సవం కార్యక్రమానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ఒకప్పుడు ఇంటికో గోమాత ఉండేదని ఇప్పుడు గోవులు అంతరించిపోతున్నాయని గోవులను పెంచే బాధ్యత రక్షించాల్సిన బాధ్యత హిందువులుగా అందరిపైన ఉంటుందని అన్నారు. గోవు ఇంట్లో ఉండటం వల్ల కుటుంభం రోగానా బారిన పడకుండా ఉంటుందని,గోమూత్రంలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని తల్లి పాలకు సమానమైన ఆవు పాలు ఎంతో శ్రేష్ఠకరమైనవి అని అన్నారు. గోవులకు ఆక్సిడెంట్,అనారోగ్య సమయంలో ఉచితంగా తన ట్రస్ట్ ధ్వారా వాహన సర్వీస్ అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గోమాతకు పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిసినల్ కలెక్టర్ కిరణ్,అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి, గోపాల్ బాగ్ గోశాల కమిటీ అధ్యక్షులు కోలా రామ్,కార్యదర్శి మాస్టర్ శంకర్ ,కమల్ ఇనాని, క్యాషియర్ ధన్పాల్ శ్రీనివాస్ ,ట్రస్టీ కైలాస్ బోయంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**- నగర మేయర్ దండు నీతూ కిరణ్...**





**కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 11 :**
దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని,మహిళలు ఆరోగ్యంగా అన్ని రకాలుగా వున్నప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు.అలాంటి మహిళలను కాపాడుకోవడం,ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో గల స్నేహ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అందుల వసరుల కేంద్రంలో మహిళ సెక్స్ వర్కర్లతో మహిళ సాధికారత మహిళ ప్రాముఖ్యత పై మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ ప్రైసెస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ డీఎఫ్ వో హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా నగర మేయర్ దండు నీతూ కిరణ్,ఎంఎస్ఎంఈ డీఎఫ్ వో అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు.మహిళ ఆరోగ్యంగా వుంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.కుటుంబం ఆరోగ్యంగా వుంటే ఆర్థిక పురోగతి బాగుంటుంది అన్నారు.ఇలా ఒక్కో కుటుంబం ఆరోగ్యంగా ఆర్థిక పురోగతి వుంటే తెలియకుండానే దేశం ఆర్థిక పురోగతిలో ముందుంటుందన్నారు.దేశ ఆర్థిక పురోగతిలో మహిళల పాత్ర కీలకమన్నారు.ప్రస్తుత సమాజంలో ప్రతి మహిళ పురుషులకు ధీటుగా ముందుంటున్నారని తెలిపారు.ప్రభుత్వాలు సైతం మహిళల ఆర్థిక పురోగతి కోసం లోన్ లు సైతం అందిస్తుందని తెలిపారు.మహిళ సెక్స్ వర్కర్ల సమస్యలు వారు ఆర్థిక పురోగతి ఇతర విషయాలను మేయర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.తమ వంతు బాధ్యతగా మహిళలకు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య,గాంధీ ఆస్పత్రి సిబ్బంది మల్లికార్జున్,శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

**- సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి...**
**- పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి...**
**- బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్...**



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 09 :**
బిసిటియు జిల్లా కార్యవర్గ సమావేశం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సలహాదారులు రమణ స్వామి ఎన్నికల అధికారి గా బిసిటియు నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు గా మాడవేడి వినోద్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్ గోపాలకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ మళ్లీ జిల్లా అధ్యక్షుడుగా ఎన్నుకున్న జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు.నూతన పిఆర్సీ ని వెంటనే అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని,సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని,జనాభా దామాషా ప్రకారం బిసి లకు రిజర్వేషన్లు అమలు చేయాలని, 4 పెండింగ్ డిఏ లను కూడా అమలు చేయాలన్నారు.గురుకుల ఆదర్శ పాఠశాల,కెజిబివి ల సమస్యలను పరిష్కరించాలని,బిసి లకు క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిసి ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక...
జిల్లా అధ్యక్షులుగా మాడవేడి వినోద్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి : ఆర్ గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్: కె. రవి కుమార్, కె. రామకృష్ణ,గౌరవ అధ్యక్షులుగా కే బాబు, అసోసియేటడ్ అధ్యక్షులు: ఏ మోహన్, ఉపాధ్యక్షులు: యు విజయ్ కుమార్,ఎం మహేందర్ ,డి శ్యాంప్రసాద్, జె శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షులు: బి ప్రతిభ, జి సప్న,కోశాధికారి:డి రాజు, కార్యదర్శులు : పి చంద్రశేఖర్, టి. వినోద్ కుమార్,ఎం మాణిక్యం,ఎస్.సతీష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు ననుగొండ విజయలక్ష్మి, గౌరవ సలహాదారులు:కొట్టూరు రమేష్, వై సత్యనారాయణ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మేడిదాల ప్రవీణ్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు: అంబటి నర్సయ్య,వంగ శ్రీహరి,శ్రీనివాసరాజు,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు:బి కళ్యాణి,ఎ. సబిత, రాష్ట్ర కార్యదర్శులు జి కృష్ణాజి,ఎం. వేణుగోపాల్,రాష్ట్ర గౌరవ సలహాదారులుగా టి.రమణ స్వామి,ఏ శంకర్, డి విజయ్ కుమార్ లు ఉన్నారు.

# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పోచారం, కాసుల





**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 9**
బాన్సువాడ పట్టణంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్, బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు..ఈ సందర్భంగా వైద్యులు డా" కృష్ణ ఆదిత్య, డా" అజయ్ కుమార్,డా" ప్రశాంత్, రామ కోటేశ్వరరావు దత్తు రాజ్ ,వాగ్దేవి, రాకేష్ , ఖయ్యాం, డాక్టర్ సంగ్రామ్, ఫిజియోథెరపిస్ట్ గంగాధర్ శిబిరానికి విచ్చేసిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు నరేష్ రాథోడ్, నాయకులు అంజిరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నార్ల రవీందర్ గుప్తా,నార్ల సురేష్ గుప్తా, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సునీల్ రాథోడ్ ,బాబా, తార్య, ధన్సింగ్ , దేవిసింగ్,భాస్కర్ ,వసంత్,శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 09 :**
రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పెన్షనర్ల బాధలను ముఖ్యమంత్రి కి తెలియజేయాలని కోరుతూ శనివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే బి సుదర్శన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని,నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ , ప్రైవేట్ ఆసుపత్రులలో అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని,కమిటెడ్ వ్యాల్యూ ఆఫ్ పెన్షన్ రికవరీని 11 సంవత్సరాల కి కుదించాలని,ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని తదితర దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను జిల్లా కమిటీ ఎమ్మెల్యే కి వివరించారు.తప్పక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.సుదర్శన్ రెడ్డిని కలిసినవారిలో జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు,కోశాధికారి ఈవిల్ నారాయణ,నిజామాబాద్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు,కార్యదర్శి ప్రసాద్ రావు, జిల్లా నాయకులు లావువీరయ్య,లక్ష్మీనారాయణ,రాధా కిషన్ ,పూర్ణచంద్రరావు,భోజరావు,మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.





# బడి అన్నా బడిలోని పిల్లలన్నా నాకెంతో ఇష్టం..

## చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ సూర్య ధనుంజయ...




**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 09 :**
విద్యనభ్యసించే విద్యార్థుల బడి అన్నా,బడిలోని చిన్న పిల్లలన్నా నాకెంతో ఇష్టమని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటి వైస్ ఛాన్స్ లర్ సూర్య ధనుంజయ అన్నారు.శనివారం రోజున విజయ్ హై స్కూల్ 44 వ మొదటి రోజు టాలెంట్ షో సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడారు..విజయ్ హై స్కూల్ ని,ఇక్కడి ఈ విద్యార్థులను చూసి నా మనసు ఆనందంతో పొంగిపోతుందన్నారు.నిజామాబాద్ గడ్డపై అడుగు పెట్టగానే నా మనసులో నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే నానుడి గుర్తొచ్చి నా హృదయం ఆనందంతో నిండి పోయిందని ఆనందం వ్యక్తం చేశారు.విజయ్ విద్యాసంస్థల్లో ఒక పండగ వాతావరణం నాకు కనిపించిందని చిన్ననాటి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు.గత నలభై ఏండ్లుగా నడుపబడుతున్న విద్యావ్యవస్థలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఘనత డాక్టర్ అమృతలతదే అన్నారు. విజయ్ హై స్కూల్ డైరెక్టర్ గా కాకుండా రచయితగా,రాజకీయ వేత్తగా వివిధ రంగాలలో ప్రవీణ్యురాలై విద్యార్థులను ముందుకు నడిపిస్తుందన్నారు.విద్యార్థులకు సమయం విలువ తెలియాల్సిన అవసరం ఉందని,విద్యార్థులకు ఉపాధ్యాయులు వారి అనుభవాలను గుర్తు చేయాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు.తద్వారా విద్యార్థుల జీవితాల్లో మార్పు వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత నలభై ఏళ్లుగా విజయవంతంగా నడుపుతూ,సమాజంలో మంచి గుర్తింపును పొందడంలో విజయాల విజయ్ హై స్కూల్ మహిళా శక్తిని నిరూపించుకోవడంలో గొప్ప శ్రమ ఉందని పేర్కొన్నారు.ఆడపిల్లలని ఆదరించి వారికి ప్రోత్సహిస్తే వారి జీవితాల్లో వెలుగును నింపినవారౌతామని సూచించారు.పాఠశాల డైరెక్టర్ అమృతలత ఒక సామాజిక వెత్తగానే కాకుండా అన్ని రకాలుగా గొప్ప మనస్తత్వం కలిగిన వారని పేర్కొన్నారు.పట్టుదల ఒక సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చుని,అది డాక్టర్ అమృతలత జీవితంలో నిరూపితమైందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అతిథులు మిట్టపల్లి సురేందర్,పాఠశాల యాజమాన్యం,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..





# అర్హులకు సంక్షేమ ఫలాలు అందించేందుకే ఇంటింటి సర్వే

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు దిశానిర్దేశం...




**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,నవంబర్ 09 :**
రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేయాలనే సంకల్పంతో ఇంటింటి కుటుంబ సర్వే జరిపిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని,ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.భవిష్యత్తులో యావత్తు దేశానికి స్ఫూర్తిగా నిలిచే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను,ఎన్యూమరేటర్లకు ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సర్వే ప్రక్రియపై తన క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ప్రణాళికా శాఖ చీఫ్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష జరిపారు.హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు.సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని అన్నారు.సర్వేపై ప్రజలతో మమేకం అయితే వారి సందేహాలు ఏమిటి అనేవి తెలుస్తాయని, తక్షణమే వాటిని నివృత్తి చేయడానికి చొరవ చూపాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.మంత్రులు,ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు.సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించేందుకు సర్వే దోహదపడుతుందని తెలిపారు.హౌస్ లిస్టింగ్ దిగ్విజయంగా నిర్వహించారని,అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ,ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను,ఎన్యూమరేటర్లును,ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు.ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని,సిబ్బంది నిబద్ధత,అంకితభావంతో పనిచేస్తూ సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తున్నదని,నిబద్ధతతో సర్వే పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు,సలహాలు సూచనలు ఇవ్వాలని,ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై సూచనలు చేశారు.సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్ లోని అంశాలపై ఎలాంటి అనుమానాలు,సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు.సర్వే ప్రక్రియను సూపర్వైజర్లు,మండల ప్రత్యేక అధికారులు నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు.ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని,ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని అన్నారు. సర్వేపై ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు.ఏవైనా సందేహాలు ఉంటే ఎంపిడిఓ,తహాశీల్దార్ల దృష్టికి తేవాలని అన్నారు.సమగ్ర సర్వే నిర్వహించడానికి ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,సీపీఓ మల్లికార్జున్,ఆర్డీఓలు రాజేంద్రకుమార్,రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి సౌండ్ బాక్స్ అందజేసిన నాయకులు కిరణ్



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 9**
బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర ఆలయానికి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కిరణ్ శనివారం స్థానిక నాయకులతో కలిసి సౌండ్ బాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, శివ, చరణ్ రెడ్డి, భాను ,వంశీ, ప్రణయ్, సంగమేశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్లు అందజేత...




**కబురు న్యూస్,బోధన్ నవంబర్ 09..**
మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులకు శనివారం పట్టణ సీఐ వెంకట నారాయణ మొబైల్ ఫోన్లు అందజేశారు. తమ ఫోన్లు పోయాయాని భాధితులు ఠాణాలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సుమారు 60 వేల విలువ గల 5 మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఏ ఎస్ఐ లు శ్రీనివాస్, చిరంజీవులు ఉన్నారు.

# ట్రస్మా బోధన్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా సురేష్...






**కబురు న్యూస్, బోధన్ నవంబర్09..**

ట్రస్మా బోధన్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా లయోల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని లయోల పాఠశాలలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన ట్రస్మా ప్రధాన కార్యదర్శి సురేష్ ను పాఠశాల మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# భక్తి శ్రద్ధలతో గోపూజ...




**కబురు న్యూస్, బోధన్ నవంబర్ 09..**
బోధన్ పట్టణంలో గోపూజ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. శనివారం గోపాష్టమి సందర్భంగా శ్రీ చక్రేశ్వర శివ మందిరం ప్రాంగణంలో గోశాల కమిటీ నిర్వాహకులు శ్రీ ఏక చక్రేశ్వర గోశాలలోని గోవులకి స్వాగతం గోపూజ చేశారు. ఈ పూజ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

కబురు KABURU TELUGU DAILY
ఆదివారం నవంబర్ 10 2024

# ఘనంగా పెద్దమ్మ గుడి వార్షికోత్సవ పూజలు...



**కబురు న్యూస్, శంకరపట్నం నవంబర్ 9**
ఘనంగా పెద్దమ్మ గుడి వార్షికోత్సవ పూజలు శనివారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘ నాయకులు మాట్లాడారు. ముదిరాజుల కుల దైవమైన పెద్దమ్మ తల్లి గుడిని కేశవపట్నంలో నిర్వహించడం జరిగిందని, అమ్మవారి గుడి నిర్మాణం చేపట్టి నా సందర్భాన్ని పురస్కరించుకొని, 5వ వార్షికోత్సవాన్ని, కుల సంఘం ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ ప్రత్యేక పూజలు, హోమం, నిర్వహించి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నూనే రవి, నాయకులు గూళ్ళ రాజు, గరిగె కోటి, పల్లె సమ్మయ్య, భాస్కర్ ముదిరాజ్ సంఘం నాయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...



- తాసిల్దార్ భాస్కర్...

**కబురు న్యూస్,శంకరపట్నం నవంబర్ 9**
ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు మండలంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బత్తుల భాస్కర్ కోరారు. శనివారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలో ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటరు సవరణ జాబితాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తాసిల్దార్ భాస్కర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ఓటరు జాబితాను తయారుచేసి, చేర్పులు మార్పులు చేయడం జరుగుతుందని, ఎలాంటి అభ్యంతరాలు, తప్పులు ఉన్న సవరణ చేసుకొనుటకు ఎన్నికల కమిషన్ గడువు ఇచ్చిందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకొని, తమ ఓటరు జాబితాలో సవరణలు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని బిఎల్ఓ లను సంప్రదించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లేశం, ఆర్ఐ బాలకృష్ణ, సీనియర్ అసిస్టెంట్, ఆయా గ్రామాల బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు - రుద్రారపు శ్రావణ్ కుమార్

- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోగ్య, భద్రత బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.
- అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల




**కబురు న్యూస్,హుజురాబాద్/ నవంబర్ 9,**
హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అంటే సీఎం రేవంత్ రెడ్డికి భయం పట్టుకుంది.ప్రభుత్వా తప్పిదాలను ఎప్పటికప్పుడు నిలదీస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నాడు.దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సాయం చేయాలని అడిగితే ఎమ్మెల్యే పైన విచక్షణరహితంగా దాడి చేస్తారా?అయినా వెనక్కి తగ్గకుండా ప్రజల కోసం పోరాటం చేస్తున్నటువంటి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పైన సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి దాడి చేయించడం హేమమైన చర్య. ప్రశ్నిస్తే భయపడి దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు.కౌశిక్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పైన దాడి చేసిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను,దళిత బంధు రెండో విడత లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చేయమని కోరడమే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా?ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా?అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత.. పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# దళితులను రాజ్యాధికారానికి దూరం చేయడానికే వర్గీకరణ...

-మాల మహానాడు
- రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్..

**కబురు న్యూస్, హుజురాబాద్/ నవంబర్ 9,**
హుజురాబాద్ దళితులకు రాజ్యాధికారానికి దూరం చేయలనే కుట్రతోనే ఎస్సీలను ఏబిసిడి లుగా వర్గీకరిస్తూ మాలలను అణచివేస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆరోపించారు. మాల మహానాడు పాదయాత్రలో భాగంగా శుక్రవారం హుజురాబాద్ మండలంలోకి పాదయాత్ర ప్రవేశించింది. పర్కాల క్రాస్ రోడ్ లో స్థానిక మాల మహానాడు నాయకులు, మహిళలు మంగళహారతులతో మహాపాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హుజురాబాద్ వరకు సాగిన పాదయాత్ర పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పిల్లి సుధాకర్ పూలమాలలు వేసి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ప్రధాని నరేంద్ర మోడీ కౌగిలిలో ఇరుక్కుని మనువాదుల ఏజెంట్ గా మారారని మండిపడ్డారు .ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ బద్దంగా జరగలేదని న్యాయస్థానాలు మనువాదుల జేబు సంస్థలుగా మారాయని ఆయన విమర్శించారు. న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిన వెంటనే రాష్ట్రంలో అమలు సాధ్యమా..?కాదా ..?అనే విషయాన్ని పరిశీలించకుండా వర్గీకరణను వెంటనే అమలు





చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడానికి ఆయన తప్పుపట్టారు. ఏ రీతిన వర్గీకరణ చేపడతారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో మాలలు ,మాదిగలు జనాభా పరంగా సమానంగా ఉన్నారని, అయినా మాలలను తక్కువ చేసి చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను తరిమికొట్టేందుకు మాలల సిద్ధంగా ఉండాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినసుండి ఉండాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో మాలాల జనాభా తక్కువ అని అసంబద్ధ మశాస్త్రీయమైన లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను ప్రభుత్వాలను ఒక వర్గం పనిగట్టుకొని తప్పుదారి పట్టిస్తుందని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నుండి దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, అంబేద్కర్ స్కాలర్ షిప్స్, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, గురుకుల సీట్లు ఎవరు ఎక్కువగా ఉపయోగించుకున్నారో శాస్త్రీయమైన ఆధారాలతో ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 38 రోజులపాటు 16 జిల్లాలో 35 నియోజకవర్గాల మీదుగా వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం డిసెంబర్ 1న హైదరాబాద్ కు చేరుకుంటుందని హైదరాబాదులో నిర్వహించే మాలల సంగ్రామ యాత్రకు లక్షల మంది మాలలు, మాల ఉపకులాలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మర్రి వెంకటస్వామి, మాల మహానాడు నాయకులు మేడి అంజయ్య, వెన్న రాజు, ఎలుక దేవయ్య, చిట్టి మల్ల సమ్మయ్య, నాగరాజు, సొల్లు బాబు, పాక సతీష్, యేముల పుష్పలత, తొగరు స్వామి, తొగరు బిక్షపతి, సమ్మయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# హరిహర ట్రస్ట్ సహకారంతో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సు పాస్ ల పంపిణీ..

- హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్..

**కబురు న్యూస్, వీణవంక, నవంబర్ 9.**
వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని హరిహర ట్రస్ట్ పోషక సమితి ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగులకు బస్సు పాసుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ హాజరై, 55 మంది దివ్యాంగులకు బస్సు పాసులు, అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో 50 శాతం సబ్సిడీతో రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూ,ప్రతి ఏటా బస్సు పాసులను అందజేయడం జరుగుతుందని, సురక్షితమైన రవాణా సౌకర్యం కోసం, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సూపర్ లగ్జరీలలో లేదని, కావున సూపర్ లగ్జరీ బస్సులలో కూడా 50 శాతం సబ్సిడీతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించవచ్చునని, ఆర్టీసీ లాభాల బాటలు ప్రయాణించడానికి, ప్రజలందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి మీ గమ్యాన్ని సురక్షితంగా





చేరాలన్నారు. దివ్యాంగులకు బస్సు పాస్ ల కోసం హుజురాబాద్ రానక్కర్లేకుండా, నర్సింగాపూర్ గ్రామంలో ఇవ్వడానికి ఏర్పాట్లు చేసిన, హరిహర ట్రస్ట్ సభ్యులకు, సర్వోత్తమరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దివ్యాంగులు మాట్లాడుతూ.. దివ్యాంగులకు శ్రమ లేకుండా ఊర్లో బస్సు పాసులు అందజేయడానికి సహకరించిన హరిహర ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులు మాట్లాడుతూ.. నర్సింగాపూర్ గ్రామంలో బస్సు పాసుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కి శాలువా కప్పి, ఘనంగా సన్మానించి,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ దివ్యాంగుల బస్సు పాసుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్,సూపర్వైజర్ సాయి చరణ్, ఐలయ్య, హరిహర ట్రస్ట్ సభ్యులు దేవేందర్ రెడ్డి, సర్వోత్తమరెడ్డి,శ్రీనివాస్, సమ్మయ్య, కొండల్ రెడ్డి, వికలాంగులు సమ్మయ్య,రాజు,కుమార్,రాజిరెడ్డి,అంకుష్, తిరుపతి, శ్రీలత,రజిత తదితరులు పాల్గొన్నారు.

# "దళితబందు కోసం మీ యం.ఎల్.ఎ. పదవికి రాజీనామా చేయాలి?

- చేస్తే రెండో విడుత దళిత బంధు వస్తుంది"



**కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 9**
తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నియోజక వర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో స్థానిక జమ్మికుంట మండలంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాచపల్లి సాగర్, పుల్యాల నరేష్ మాట్లాడుతూ...ప్రాణత్యాగం చేస్తా అంటున్నారు కదా యం.ఎల్.ఎ. దళితబంధు రాకపోతే ప్రాణత్యాగం అవసరం లేదు. మీరు యం.ఎల్.ఎ. పదవికి రాజీనామ చేస్తే చాలు యం.ఎల్.ఎ. . ఒకప్పుడు దళిత బంధు ఆపింది తమరు మళ్ళీ ఇవ్వాలి అనడం విడ్డురంగా వుందని గుర్తు చేశారు.యం.ఎల్.ఎ. ఎలక్షన్ భాగంగా దళితబంధు రెండో విడుత వస్తే తను గెలువని తెలిసి రెండో విడుత నిధులను ఆపివేసి తరువాత తాను యం.ఎల్.ఎ. గెలిచాక హుజురాబాద్ ప్రజలు తనను ఏం అంటారో తెలిసి ఫ్యామిలీ అడ్డుపెట్టుకొని ఎలక్షన్ గెలిచిన తరువాత దళితబంధు ఇవ్వాలని ప్రజలను తప్పు త్రోవ పట్టించే విధంగా హుజురాబాద్ రణరంగం కావాలని ప్రజలను రెచ్చగొట్టె మాటలను మాట్లాడుతూ నాకు మీరు 09 తేదిన దరఖాస్తులు ఇవ్వాలని చెప్పడం మీరు యం.ఎల్.ఎ.గా ఉన్నరుగా. మీరు ఒక ఫోన్ కాల్తో ఇ.డి. లేదా కలెక్టర్ ద్వారా ఒక రిపోర్టు తీసుకొని వెళ్ళి ప్రజల తరుపున మాట్లాడాలిగా ఆది కాకుండా ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తు వారిపై కేసులు, లారీచార్చి అయ్యేలా వ్యవరిస్తూ హుజురాబాద్ నియోజకవర్గంలో భయంక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. అందుకు గాను మీరు చెయాలిసింది మీ యం. ఎల్.ఎ. పదవిని మా దళితుల కోసం త్యాగం చెస్తే సరిపోతుంది. ఎందుకంటే బై ఎలక్షన్లో భాగంగా ఈటల రాజేందర్ రాజీనామా చేయడం వల్ల దళితబంధు వచ్చింది. అందుకని ఇప్పుడు మీరు రాజీనామా చేస్తే దళితబంధు రెండో విడుత హుజురాబాద్ నియోజక వర్గ ప్రజలకు వస్తుందని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమములో తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పులాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్, మండలం నాయకులు రాచపల్లి రాజశేఖర్, శనిగరపు తరుణ్, రాచపల్లి వంశీ, రాజు, నవీన్, గణేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం

కబురు
KABURU TELUGU DAILY
ఆదివారం నవంబర్ 10 2024

## ఆపద అత్యవసర సమయంలో పోలీస్ సేవలు వినియోగించుకోవాలి




**కబురు న్యూస్,గజ్వేల్ నవంబర్ 09,**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఐ ఓ సి,ఐ ఓ సి, ఇంటిగ్రేట్ మార్కెట్, గర్ల్స్ హబ్,బస్ స్టాండ్,, మరియు పబ్లిక్ ఎక్కువగా తిరిగే ప్రదేశాలలో పార్క్ ప్రదేశాలలో, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం షీటీమ్ నెంబర్, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, డయల్ 100, నెంబర్లను వాల్ పెయింటింగ్ వేయడం జరిగింది. ప్రజలు అత్యవసర, ఆపద సమయంలో పోలీసుల సేవలు వినియోగించుకోవాలని షిటిమ్ గజ్వేల్ డివిజన్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, , కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వంద శాతం మనమే గెలుస్తాం

**-అధినేత కేసీఆర్ దీమా వ్యక్తం చేశారు -**



**కబురు న్యూస్, మర్కుక్ నవంబర్ 09,**
ఏం కొల్పోయామనేది ప్రజలకు తెలిసిపోయిందనీ,మనం హైరానా కావాల్సిన పని లేదనీ,ప్రతి జిల్లా మండలం నుండి 100 శాతం మన ప్రభుత్వమే వస్తుందని ప్రజలు చెప్తున్నారనీ మాజీ సిఎం కేసీఅర్ అన్నారు.ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రం లో పాలకుర్తి నియోజకవర్గ బి అర్ ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తలతో కేసీఅర్ ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి సమావేశం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాలి ,మనిషిని పైకి తేవాలి కానీ కులగొద్దం ,అది చేస్తాం, ఇది చేస్తాం పిచ్చి పిచ్చి మాటలు ప్రభుత్వం మాట్లాడే మాటలేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాకు రావా మాటలు , ఇయ్యాల మొదలు పెడితే రేపటి వరకు మాట్లాడతానని అన్నారు.ఒక బాధ్యతను ప్రజలు మీకు అప్పగిస్తే బరువును తీసుకొని అంతే బరువు తో ప్రజలకు సేవ చేయాలనీ అన్నారు.ఎన్నికల మేనిఫెస్టో లో ప్రజలకు ఇచ్చిన మాటలకంటే 90 శాతం ఎక్కువ అడకుండానే చేశామని గుర్తు చేశారు.ప్రభుత్వం అంటే నిర్మాణం చేయాలి.. సమాజాన్ని నిలబెట్టాలి.

పాలకుర్తి నియోజకవర్గ బీఅర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన సినిమా ప్రొడ్యూసర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మరియు సినీ ఆర్టిస్ట్ రవితేజ. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.

మళ్ళీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అన్ని జిల్లాల్లో జనం చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం మనమే అధికారంలోకి వస్తాం.అందులో అనుమానమే లేదు. ప్రజలు ఏమి కోల్పోయారో వారికి అర్థం అయ్యింది.ఇప్పటికే కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచిపోయాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేయాలి. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి. వీణ్ణి లోపల వేయాలని మనం చూడం. ప్రభుత్వం అంటే అందర్నీ కాపాడాలి. నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి.ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో మీరు చూస్తున్నారు.గత ఎన్నికల్లో మనం మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు 10 శాతమే, కానీ 90 శాతం ఎవరు ఆడగకున్నా పనులు చేసి చూపించాం.

## శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము లో పాల్గొన్న భక్తులు



**కబురు న్యూస్, వర్గల్ నవంబర్ 09,**
ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీనరసింహ క్షేత్రంలో శనివారం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు దేవాదాయ శాఖ సహా కమిషనర్ అన్నపూర్ణ నేతృత్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరుగుతుండగా రెండో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు -95 మంది జంటలు ఆచరించినారు ,స్వామి వారి కళ్యాణములు 9 మంది జంటలు జరిపించుకున్నారు, మొక్కుబడి సేవలు, గండా దీపాలు, మొదలైన సేవలను భక్తిశ్రద్ధలతో ఆచరించినారు, వేకువ జాము నుండే స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ లైన్ లలో భారీగా చేరుకున్నారు, భక్తుల తాకిడి అధికంగా ఉన్నందున కార్యనిర్వాహణాధికారి ఎస్. అన్నపూర్ణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాటు చేసినారు, సిబ్బంది,నరేందర్ గౌడ్, సుధాకర్ అర్చకులు, పురోహితులు తగు సేవలు అందించినారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆకస్మికంగా తనిఖీ



**సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి -**

**కబురు న్యూస్, సిద్దిపేట నవంబర్ 09,**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా గౌరవ సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి దుద్దెడ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఎన్యూమరేటర్లకు,సూపర్వైజర్లకు అధికారులకు పలు సూచనలు చేశారు మరియు ప్రజలకు తెలియని ఏమనగా ఎన్యూమరేటర్లు ఇంటికి దగ్గరికి వచ్చినప్పుడు అన్ని రకాల పత్రాలు అనగా అందరి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు , దరిణి పాస్ బుక్కు , రేషన్ కార్డు, సిద్ధంగా ఉంచుకోవాలని కోరినారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ దిలీప్ నాయక్ , ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, ఎన్యూమరేటర్ జ్యోతి ప్రియ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలికి రాణే మైత్రి అసోసియేషన్ చిరు ఆర్థిక సహాయం




ఇటీవల రిమ్మనగూడ గ్రామానికి చెందిన మదారి- పద్మ దంపతుల కుమార్తె చంద్రకళ గజ్వేల్ లోని ప్రభుత్వ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పని ముగించుకుని ఇంటికి వెళుతున్న సందర్భంలో రిమ్మనగూడ గ్రామ రోడ్డు పై కారు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ప్రజ్ఞాపూర్ లోని యశస్వి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు చికిత్స కోసం ఖర్చు ఎక్కువగా అవుతుందని వైద్యులు తెలిపినారు వారు నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న రాణే మైత్రి అసోసియేషన్ సభ్యులు బండ్ల స్వామి, కాల్వ రవికుమార్ గార్లు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు రాణే మైత్రి అసోసియేషన్ తరపున ఆరువేల రూపాయల చిరు ఆర్థిక సహాయం అందించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కుటుంబానికి మానవతవాదులు, ప్రభుత్వం తరపున సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరినారు.

## తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ...

- ప్రపంచంలో10 కోట్ల సభ్యులు కలిగిన ఏకైక పార్టీ బిజెపి...
- సభ్యత్వ నమోదు, యాక్టివ్ మెంబర్షిప్, సంస్థాగత ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలి..
- మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు...




**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 9**
ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా , దాదాపు 10 కోట్ల 50 లక్షల సభ్యులు కలిగిన ఏకైక పార్టీగా నేడు అవతరించిందని మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని ఎల్ఐసి భవన్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిజెపి సుపరిపాలనను ప్రజలంతా అర్థం చేసుకొని , పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 30 లక్షల పైచిలుకు సభ్యత్వ నమోదు జరిగిందని, ఇందులో కరీంనగర్ జిల్లా టాప్ ప్లేస్ లో ఉందన్నారు. నాయకులు కార్యకర్తల , పోలింగ్ బూత్ స్థాయి బాధ్యుల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. మళ్లీ 2030 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉండదని, అందుకే సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలన్నారు. అలాగే యాక్టివ్ మెంబర్షిప్, సంస్థగత ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు. పార్టీ మెంబర్షిప్ కోసం కృషి చేసిన వారికే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి.శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తులవెంకన్న, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, జానపట్ల స్వామి జిల్లా, మండల బాధ్యులు , సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భరోసా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 12వ సహాయ కార్యక్రమం



**కబురు న్యూస్, మార్క్యూక్ నవంబర్ 09,**
సిద్దిపేట జిల్లా మార్క్యూక్ మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దిబోయిని కరుణాకర్ బుజ్జి దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం గడిపేవారు వారికి ముగ్గురు పిల్లలు. 5 సంవత్సరాల క్రితం తల్లి ఆనారోగ్యం తో చనిపోగ 10 రోజుల క్రితం తండ్రి కూడా అనారోగ్యం తో మరణించాడు. ఇప్పుడు ఆ ముగ్గురు పిల్లలు అనదలుగా మిగిలిపోయారు వారిని చూసుకోడానికి వారి నానమ్మ తాతయ్యా ఉన్నారు వారికి కూడా వయస్సు మించిపొనది. వీరి పరిస్థితి తెలుసుకున్న గజ్వేల్ భరోసా ఫౌండేషన్ వారు వారికి ఇంటికి సరిపడా ముడిసరుకురు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంభానికి ఏమైనా అవసరం ఉంటే మా భరోసా ఫౌండేషన్ వారు చేయూత ఇవ్వడానికి సిద్దంగా వుంటుంది అని అన్నారు

## గుండన్నపల్లి నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న మైనంపల్లి హనుమంతరావు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని గుండన్నపల్లి గ్రామ ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా సహకారం దేవాలయ నిర్మాణానికి తప్పకుండా ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో మేడ్చల్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం కన్వీనర్ చిట్కుల మహిపాల్ రెడ్డి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా అభ్యర్థి అనిల్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జానీ, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ఫని దర్ చౌదరి, కన్నా యాదవ్, రాజిరెడ్డిపల్లి రాజు, ఆలీ భాష , సల్మాన్, నవీన్ గౌడ్, నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు గుండన్న పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే కి సహకరించండి..మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్



**కబురు న్యూస్,కంటోన్మెంట్ నవంబర్ 9.**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే కి ప్రజలందరు సహకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు.శనివారం సమగ్ర సర్వే ఎన్యుమరేటర్లు జంపన ప్రతాప్ నివాసంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ సర్వే కోసం ఇంటికి వచ్చిన అధికారులపై దాడులు చేయకుండా వారు అడిగిన వివరాలను తెలపాలని కోరారు. సర్వే ఎన్యుమరేటర్లు కూడ ఇళ్లకు వెళ్ళినప్పుడు ఇంటి వారితో మర్యాదగా ప్రవర్తించాలని. సర్వే ను సక్రమంగా చేయాలని అన్నారు. తమ కుటుంబ సభ్యులతో పాటు సోదరుడి కుటుంబ సభ్యుల వివరాలు, ఇతర వివరాలను తెలిపామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధఫెదార్ విజయ్, ఎన్యుమరేటర్లు పుష్పలత,అనూష పాల్గొన్నారు.

## హౌస్ లిస్టింగ్ సర్వే సమగ్ర కుటుంబ సర్వే దిగ్విజయంగా నిర్వహించాలి

**:- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**కబురు న్యూస్, భువనగిరి నవంబర్ 9.:-**
హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించాలని అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయ్యేవరకు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకుని వెళ్లారని, ఇదే రీతిలో సమగ్ర కుటుంబ సర్వేను కూడా కోరారు. జిల్లాలో ప్రాజెక్టడ్ హౌస్ హెూల్డ్ 247356,ఉండగా ఇప్పుడు 255713 ఇండ్ల కు స్టిక్కర్ వేయడం జరిగిందన్నారు. ఈ సర్వే లో 178 మంది అధికారులను ఫీల్డ్ మీద ఉంచడం జరిగిందని . 1782 ఎన్నిమరేటర్లు సర్వే ప్రక్రియ లో ముమ్మరంగా పాల్గొనడం జరిగిందన్నారు . 10 మంది ఎన్యుమరేటర్ కు ఒక సూపర్వైజర్ గా విధులు నిర్వహించారన్నారు . 178 మంది సూపర్వైజర్లు ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఎన్యూమరేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని,విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం లాంటిది

**:-ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి**



**కబురు న్యూస్, ఉప్పల్ నవంబర్ 9.**
సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ సర్కిల్లోని ఉప్పల్, చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షామిలి రూ.60వేలు, ఎం.శ్రీనివాసులు రూ.55వేలు, రియాజుద్దీన్ రూ.60వేలు, షాహీం హమిద్ రూ.60వేలు, భారతి రూ.60వేలు, అనూష రూ.60వేలు, రామచందర్‌రెడ్డి రూ.60వేలు, మల్లేష్ రూ.60వేలు, శృతి రూ.60వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగం రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,నల్లవెలి మహేష్ ముదిరాజ్ అస్లాం ,మేకల మధు ,తుమ్మల రాజేందర్ రెడ్డి ,కిరణ్ ,వాహెద్ ,పాల్గొన్నారు.

కబురు
KABURU TELUGU DAILY
ఆదివారం నవంబర్ 10 2024



# అలాంటి పాత్రలకు దూరంగా ఉంటాను

హనీ బన్నీ' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చి అందరినీ మరోసారి ఆకట్టుకున్నారు నటి సమంత. సినిమాల్లో మహిళల పాత్రల గురించి తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. వారికి తక్కువ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు గుర్తింపువచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు.

కబురు సినిమా నవంబర్ 9..

"ప్రేక్షకులు అన్ని విషయాలను గమనిస్తారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుంది. నేను ఒక విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు దానికి సంబంధించిన పూర్తి బాధ్యత నాపై ఉంటుంది. అందుకే పాత్రలను ఎంచుకునే సమయంలో ఎన్నో విషయాల గురించి ఆలోచించి ఎంపిక చేసుకుంటా. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని భావిస్తున్నా. సినిమాల్లో కూడా రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు దూరంగా ఉంటాను. అలాగే నేను చేసే ప్రకటనల విషయంలోనూ ఆలోచిస్తాను. 'సిటడెల్: హనీ బన్నీ'లో నటించడం నాకు సవాలుగా అనిపించింది. హీరోకు సమానమైన పాత్ర. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేశా. కానీ, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తాయి. ఇలాంటి వాటికోసం నటీమణులు చాలామంది ఎదురుచూస్తున్నారు. నాకు ఎన్నో అవకాశాలు వచ్చినా.. కొన్నింటినే ఎంచుకున్నాను. నాకు వచ్చిన ఆఫర్లకు, నేను చేసిన సినిమాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది" అని సమంత చెప్పారు.సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ 'సిటడెల్'కు ఇది ఇండియన్ వెర్షన్. ఇందులో సమంత నటనపై సినీ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు.

# అరకులో సంక్రాంతికి..

కబురు సినిమా నవంబర్ 9..



'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. విడుదల సంక్రాంతికే ఖరారు కావడంతో ఆ మేరకు చకచకా సినిమా ముస్తాబవుతోంది. అరకులో చివరి షెడ్యూల్‌ని శుక్రవారం ప్రారంభించారు. ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు వెంకటేశ్ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కథానాయికలు. దిల్‌రాజు సమర్పణలో, శిరీశ్ నిర్మిస్తున్నారు. నేర నేపథ్యంతో కూడిన ఈ కథలో ప్రేమకోణం కూడా కీలకమని, ముగ్గురి మధ్య సాగే ఆ కథ ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచుతుందని సినీ వర్గాలు తెలిపాయి. శుక్రవారం ఓ వీడియోని విడుదల చేసింది చిత్రబృందం. అరకులో సెట్‌కి చేరుకున్న వెంకటేశ్‌కి పాఠశాల విద్యార్థులు ఆహ్వానం పలకడం, వారితో కలిసి వెంకీ సరదాగా గడపడం అందులో కనిపించింది. ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేశ్, వీటీవీ గణేశ్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయిశ్రీనివాస్, ఆనంద్‌రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేశ్ బాలరాజ్, ప్రదీఫ్ కబ్రా, చిట్టి తదితరులు నటిస్తున్నారు

# హిరాణీ దర్శకత్వంలో విక్కీ?

కబురు సినిమా నవంబర్ 9..




కథ ఏదైనా దానికి భావోద్వేగాల్ని జోడించి ప్రేక్షకుల్ని మెప్పించే దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణి... ఇప్పుడు తన రాబోయే ప్రాజెక్టు కోసం బాలీవుడ్ కథానాయకుడు విక్కీ కౌశల్‌తో చేతులు కలిపారా? అంటే అవుననే అంటున్నాయి సినీవర్గాలు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇప్పటికే మొదలైనట్లు సమాచారం. "రాజ్‌కుమార్ తెరకెక్కించిన 'సంజు', 'డంకీ' చిత్రాల్లో ఓ కీలక పాత్రలో మెరిశారు విక్కీ కౌశల్. ఈ చిత్రాల్లో ఆయన నటనను మెచ్చిన దర్శకుడు.. విక్కీ కోసం ప్రత్యేకంగా ఓ కథను సిద్ధం చేస్తున్నారు. వీరిద్దరి కలయికలో పూర్తిస్థాయిలో రాబోతున్న మొదటి చిత్రమిది. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నార"ని విక్కీ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన నటించిన 'ఛావా' విడుదలకు సిద్ధంగా ఉంది.

# ప్రభాస్ లుక్ లీక్.. స్పందించిన 'కన్నప్ప' టీమ్

మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప'. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రానున్న ఈ చిత్రం నుంచి ప్రభాస్ లుక్ లీకైన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చిత్రబృందం ప్రేక్షకులకు ఓ విజ్ఞప్తి చేసింది. ఆ ఫొటోను లీక్ చేసిన వారిని కనిపెడితే రూ.5 లక్షల బహుమానం ఇస్తామని వెల్లడించింది.


కబురు సినిమా నవంబర్ 9..



"కన్నప్ప' కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా మేము మా ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్నాం. రెండు సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్ట్ పనులు జరుగుతున్నాయి. దీనికోసం మా టీమ్ నిరంతరం కృషి చేస్తోంది. ఇలాంటి సమయంలో 'కన్నప్ప' నుంచి ఒక్క ఫొటో అనధికారికంగా లీక్ అయినందుకు బాధపడుతున్నాం. ఈ లీక్ మా కష్టాన్ని మాత్రమే కాదు.. ఈ ప్రాజెక్ట్ కోసం నిరంతరం కృషి చేస్తున్న రెండు వేల మంది వీఎఫ్ఎక్స్ కళాకారుల జీవితాలను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ ఫొటో బయటకు ఎలా వెళ్లిందనే విషయంపై మేము పోలీస్ కేసు పెట్టాము. దయచేసి ఈ ఫొటోను ఎవరూ షేర్ చేయొద్దని మనవి. దీన్ని షేర్ చేసిన వారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అలాగే ఈ ఫొటోను లీక్ చేసిన వ్యక్తిని కనిపెట్టినవారికి రూ.5 లక్షలు బహుమానం అందిస్తాం. మీరందరూ మాకు సహకరిస్తారని ఆశిస్తున్నాం. మీ మద్దతుకు ధన్యవాదాలు' అని ఓ నోట్‌ను విడుదల చేసింది. 'కన్నప్ప' విషయానికొస్తే.. మంచు విష్ణు టైటిల్ పాత్రలో ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న పాన్ ఇండియా చిత్రమిది. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. దీని షూటింగ్ దాదాపుగా పూర్తయింది. ఇందులో శివుడి పాత్రలో అక్షయ్ కుమార్.. నంది పాత్రలో ప్రభాస్ కనిపించనున్నట్లు సమాచారం.

# అది మంచి సినిమా.. కానీ ఆ విషయం నచ్చదు

కబురు సినిమా నవంబర్ 9..



మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథను ఆధారంగా చేసుకొని తెరకెక్కిన చిత్రం 'అమరన్'. దీపావళి కానుకగా విడుదలైన ఈ చిత్రం తమిళం, తెలుగుతోపాటు హిందీలోనూ ఘన విజయాన్ని అందుకుంది.

ఇదిలాఉండగా, ఈ చిత్రాన్ని దాదాపు మూడేళ్ల క్రితం విడుదలైన 'షేర్షా' తో పోలుస్తూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై 'అమరన్' నటుడు శివ కార్తికేయన్ స్పందించారు. పోల్చి చూడటం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి దీనిని అద్భుతంగా తెరకెక్కించారని చెప్పారు."షేర్షా' మంచి సినిమా. కానీ ఈవిధంగా పోల్చి చూడటం నాకు నచ్చదు. ఈ రెండు కథలు ఒకేలా ఉన్నాయా? లేదా? ఏది గొప్పగా ఉంది? అనేది ముఖ్యం కాదు. ముకుంద్ – ఇందు ప్రేమను తెలియజేస్తూ 'అమరన్' తెరకెక్కించాం. ఈ దేశం కోసం ముకుంద్ ఎంతలా పోరాటం చేశారో.. ఇందు ఆయన్ని ఎంత ప్రేమించిందనే అంశాలను చూపించాం. వారి మధ్య ఉన్న నిజమైన ఆత్మీయత, ప్రేమను చూపించడమే మా తొలి ప్రాధాన్యం. ఈ ప్రేమే ప్రేక్షకులను అలరించింది" అని శివ కార్తికేయన్ చెప్పారు. దీనిని తెరకెక్కించడానికి రాజ్‌కుమార్ ఎంతో రీసెర్చ్ చేశాడని అన్నారు. "దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి రచన ఎంతో స్వచ్ఛమైనది. ఆర్మీ నేపథ్యంలో ఇప్పటివరకూ ఎన్నో చిత్రాలు వచ్చాయి. వాటితో ఎలాంటి సంబంధం లేకుండా విభిన్నంగా దీనిని తెరకెక్కించారాయన" అని తెలిపారు.శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'అమరన్'. కమల్‌హాసన్ దీనిని నిర్మించారు. ఆర్మీ అధికారిగా శివ కార్తికేయన్ ప్రదర్శనను సినీ ప్రియులు మెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా సాయిపల్లవి రోల్ అందరి హృదయాలను హత్తుకుంది. సినిమా క్లైమాక్స్‌లో తన ప్రదర్శనతో ఆమె ప్రేక్షకులతో కన్నీరు పెట్టించారు. 'షేర్షా' విషయానికి వస్తే.. 2021లో ఇది విడుదలైంది. సిద్ధార్థ్ మల్హోత్ర, కియారా అద్వాణీ జంటగా నటించారు. పరమ్ వీర్ చక్ర అవార్డు పొందిన కెప్టెన్ విక్రమ్ భాత్రా జీవిత కథ ఆధారంగా దీనిని రూపొందించారు. విష్ణు వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com